క్లుప్తంగా

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, సర్పంచ్ మౌనికలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో ఎర్రబల్లె-1 సచివాలయ పరిధిలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలన గురించి, ఆయన ఆశయాల గురించి గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆయన పెట్టిన పథకాల ద్వారా అర్హులందరూ లబ్ధి పొందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్మా వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ దేవిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామమల్లేశ్వరరెడ్డి, మండల ఈఓఆర్డీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత తప్పనిసరి



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని జువారి సిమెంట్ ఫ్యాక్టరీలో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం పరిశుభ్రతపై కార్మికులకు ఫ్యాక్టరీ మైన్స్ సీనియర్ జనరల్ మేనేజర్ కెవిఎస్ శర్మ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. భారత గనుల శాఖ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మెయింటెన్స ఎంకే జైన్, జనరల్ మేనేజర్ హెచ్ఆర్ డి.ఫణి కుమార్, సీనియర్ జనరల్ మేనేజర్ ప్రొడక్షన్ మధుసూదన్‌లు పాల్గొన్నారు.

పనిలో నైపుణ్యం కలిగి ఉండాలి



పత్రాలను పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్ శివమ్మ

జమ్మలమడుగు : చేసే పనిలో నైపుణ్యం కలిగి ఉంటే వారికి కచ్చితంగా ఉపాధి, ఉద్యోగావకాశాలు కలుగుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ తెలిపారు. శనివారం పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో వివిధ పనుల్లో నైపుణ్యం పొందిన 50 మందికి పట్టాల పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తాము చేసే పనిలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి కృషి చేస్తుందన్నారు. ఇటువంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హస్త కళలఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం వృతి నైపుణ్యాభివృద్ధి చేయకుండా చేసినట్లు చూపి కోట్లాది రూపాయలు దండుకున్నారన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరిలో స్కిల్ డెవలప్‌మెంట్ కల్పించి మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు.

గండికోట ముంపుబాధితులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

జమ్మలమడుగు : గండికోట ముంపుబాధితుల కోసం ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ జి.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట ముంపువాసులకు ఇవ్వవలసిన రూ.3.25 లక్షల పరిహారం అందడం కోసం బాధితులు రేషన్ కార్డు, ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, అకౌంట్ పాసుపుస్తకాలు జిరాక్స్ తప్పని సరిగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆదేవిధంగా అర్హుల జాబితా అక్విడెన్సులో సంబంధింత గ్రామాలకు పంపించామన్నారు. అందులో బాధితుల పేర్లు లేకపోతే నేరుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లేదా డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన గండికోట ప్రాజెక్టు ముంపు వాసుల సేవా కేంద్రంలో ఆధారాలను సమర్పించాలన్నారు. బాధితులు ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని సూచించారు.

సత్వర న్యాయపరిష్కారం

వైవీయూ : శాశ్వత లోక్ అదాలత్‌తో సత్వర న్యాయపరిష్కారం పొందవచ్చని జిల్లా శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని శ్రీవివేకానంద మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో న్యాయసేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవలు, చట్టాలపై అవగాహన ఉండాలని సూచించారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని పేర్కొన్నారు. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయపరిష్కారం పొందవచ్చని తెలిపారు. అనంతరం లోక్‌అదాలత్, శాశ్వత లోక్‌అదాలత్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్. మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగమణి, లోక్ అదాలత్ సభ్యులు ఆదినారాయణపాల్గొన్నారు.

విజ్ఞానానికి నిలయాలు.. గ్రంథాలయాలు



పులివెందులలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉషారాణి



వేంపల్లెలో వ్యాసరచన పోటీలలో విద్యార్థులు



సింహాద్రిపురంలో ఉపన్యాస పోటీలలో మాట్లాడుతున్న విద్యార్థిని

పులివెందుల టౌన్ : విద్యార్థుల విజ్ఞానానికి గ్రంథాలయాలు ఎంతో దోహదం చేస్తాయని గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ మెయిన్ ఉన్నత పాఠశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణ, ఎస్.ఆర్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సీఐ రాజు, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వార్డు కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్‌లతో కలిసి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని.. గ్రంథాలయాల ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మీ జగన్ మామయ్య కన్న కలలన్ని మీరు సాకారం చేస్తారని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు కూడా గ్రంథాలయాల గురించి గొప్పగా ప్రసంగించారు. అనంతరం ముఖ్య అతిథులను గ్రంథాలయ అధికారులు కిరణ్, స్వరూప రాణి సత్కరించి మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ భాస్కర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేంపల్లె : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి వనజకుమారి తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ నాగమునెమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు, డ్రాయింగ్, క్రాఫ్ట్ పోటీలు నిర్వహించామన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడంవల్ల విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న నాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలి

పెండ్లిమర్రి : పిల్లలకు చిన్న నాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలని నందిమండలం పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మి, గ్రంథాలయ అధికారిని శిరీషలు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నందిమండలం గ్రంథాలయంలో విద్యార్థులతో వక్తృత్వం, పేపర్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచి పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

సింహాద్రిపురం : స్థానిక గ్రంథాలయంలో శనివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి శేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను ప్రదానం చేస్తారన్నారు. అలాగే కోవరంగుంటపల్లె గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలలో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు.

'వరల్డ్ కప్' భారీ స్క్రీన్ ఏర్పాటు

జమ్మలమడుగు : పట్టణంలోని పతంగేరామన్నరావు ఉన్నతపాఠశాల ఆట స్థలంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు భారీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు హృషికేశవరెడ్డి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలనుంచి ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య జరిగే మ్యాచ్‌ను భారీ స్క్రీన్ మీద తిలకించేవిధంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతి కుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పుజలు



కమలాపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కొండాపురంలో లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కమలాపురం : స్థానిక సొసైటీ కాలనీలో వెలసిన ఎల్లమ్మతల్లి విగ్రహం పునఃప్రతిష్టా మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఆర్‌వీఎస్‌ఆర్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న ఈ విగ్రహ పునః ప్రతిష్టా మహోత్సవాలకు శనివారం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ హాజరయ్యారు. నిర్వాహకులు బాణా సంచాపేల్చుతూ, కోలాటం చేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు వారిని సత్కరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కోలాటం, చెక్క భజన బృందాలు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ

కొండాపురం : మండల పరిధిలోని టి.కోడూరు గ్రామంలో చెన్నకేశవ గుడి ఆవరణలో శనివారం నూతన లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠను వేద పండితు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

దిశా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



గురుకుల పాఠశాలలో దిశ యాప్ గురించి అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ తులశమ్మ

కమలాపురం : ఆపదలో ఉన్న మహిళలను రక్షించే దిశా చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులశమ్మ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలను రక్షించే దిశా చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకరు మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశా చట్టాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలాగే దిశ యాప్ కూడా సిద్ధం చేశారని, మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్‌లో ఎస్‌ఓఎస్ బటన్ ఉంటుందని, ఆపద ఉన్న మహిళలు ఈ బటన్ నొక్కితే చాలని క్షణాల్లో ఆ ప్రాంతాల్లో పోలీసులకు చేరుకుని ఆపదలో ఉన్న వారిని రక్షిస్తారన్నారు. మీరంతా మీ తల్లిదండ్రులకు ఈ యాప్ గురించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ నాగాంజలి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పురాతన నాణేల ప్రదర్శన

కడప కల్చరల్ : పురాతన నాణేల ప్రదర్శన నేటి తరం వారికి చరిత్రను చూపించగలదని వయోజన విద్య ఉప సంచాలకులు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం కొండాయపల్లెలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పురాతన నాణేల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

వెంకట సుబ్బారెడ్డి ఈ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ పురాతన నాణేల సేకరణ ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, వీటిని సేకరించిన ఎస్.రంగనాథ్ ప్రభుత్వ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన అనంతరం పూర్తి సమయాన్ని వీటి సేకరణలోనే గడిపారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు దైనందిన జీవితంలో మంచి అలవాట్ల అవసరం గురించి వివరించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్‌తో కలిసి సుబ్బారెడ్డి నాణేల సేకర్త రంగనాథ్‌ను సత్కరించారు. అనంతరం ప్రముఖ గ్రంథాలయ ఉద్యమ నాయకుడు అనే అంశంపై డాక్టర్ ఎంవీఎస్ సుధారాణి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, స్వతంత్ర్య బాబు తదితరులు మాట్లాడారు.

ఘనంగా అయ్యప్పస్వామి పుష్పయాగం



పుష్పయాగంలో అయ్యప్పస్వామి మూలవిరాట్



పాల్గొన్న అయ్యప్ప భక్తులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని చిన్నరంగాపురం గ్రామ సమీపంలోని కోతి సమాధి ఆలయ ప్రాంగణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం అయ్యప్ప స్వామికి పుష్పయాగం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప ఉత్సవమూర్తిని ప్రత్యేక పల్లకిలో ఉంచి ఆలయం చుట్టూ మంగళ వాయిద్యాల నడుమ ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం పుష్పయాగం నిర్వహించి భక్తి శ్రద్ధలతో తాళాల భజనలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం(బిక్ష) ప్రసాదంతోపాటు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ గురుస్వామి వెంకటరామిరెడ్డి, అయ్యప్ప భక్తులు, అర్చకులు పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

నూతన గదుల నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని నడివూరు రామాలయం సమీపంలో ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన గదుల నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు భూమిపూజ చేసి మాట్లాడారు. గదుల నిర్మాణ పనులు పూర్తి అయితే వచ్చే ఆదాయం నడివూరు శ్రీరామాలయం అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. కమిటీ నిర్వాహకులు విరాళాల ద్వారా ఈ గదులను నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నడివూరు పెద్దలు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

జమ్మలమడుగు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన కడప క్రీడా పాఠశాలలో జరిగిన పోటీలలో మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యాయమా ఉపాధ్యాయులు రవికేశవ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఓఎస్డీ



సెంట్రల్ బోలేవార్డు పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని మెడికల్ కళాశాల, సెంట్రల్ బోలే వార్డు, హౌసింగ్ కాలనీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బోలే వార్డు పనులు ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బోలే వార్డులోకి వాహనాలు ఇన్, అవుట్ ఎలా ఏర్పాటు చేశారో మోడల్ టౌన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఈఈ రాజగోపాల్, మోడల్ టౌన్ ప్రతినిధులు, మున్సిపల్ డీఈ చిదానందరెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన శనగ పంట



నీట మునిగిన శనగ పంట పొలాలు

పెద్దముడియం : మండలంలోని జె.కొత్తపల్లె గ్రామ పొలాల్లో సాగు చేసిన శనగ పంట నీట మునిగింది. అసలే వర్షాలు లేక పంటలు సాగు లేకపోవడంతో కొందరు రైతులు మైలవరం జలాశయం నుంచి వచ్చే నీటితో జె.కొత్తపల్లె గ్రామంలో వ్యయ ప్రయాసలతో బీడు భూములకు నీటి తడులు అందించి శనగ తదితర పంటను సాగు చేశారు. కాని రెండు రోజుల నుంచి మైలవరం జలాశయం నుంచి టంగుటూరు బ్రాంచ్ కెనాల్‌కు గతంలో ఎప్పుడూ లేనంతగా అధిక మొత్తంలో నీరు విడుదల చేయటంతో కాలువల పైన నీరు ప్రవహించి దాదాపు 25 ఎకరాల శనగ పంట నీట మునిగింది. అధికారులకు తెలిపినా నీటి వేగం తగ్గించకపోవడంతో తమ పంట మునిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు అదనంగా రూ.20 వేలు ఖర్చు చేసి పంట సాగు చేసినా అధికారుల నిర్లక్ష్యానికి పంటను కోల్పోయామని రైతులు తెలిపారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సలీంబాషా, అలుమ్నీ ప్రతినిధులు తెలిపారు. కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో కళాశాల ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు చదువుతున్న విద్యార్థినులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప స్పోర్ట్స్: యువత అభివృద్ధిని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నెహ్రూ యువకేంద్రం రాష్ట్ర సమన్వయకర్త ఎ.ఆర్. విజయరావు పేర్కొన్నారు. శనివారం కడప నగరం బాలాజీనగర్‌లోని యూత్‌హాస్టల్‌లో స్వచ్ఛంద సేవాసంస్థలు, వలంటీర్లతో 'మేరీ దేశ్.. మేరీ మట్టి' కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఐక్యతను చాటే ఇలాంటి కార్యక్రమాల్లో యువత స్వచ్ఛందంగా పాల్గొన డం అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పత్ర కులస్తుల గణన చేయాలి



మాట్లాడుతున్న పత్ర సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాసనాయుడు

పులివెందుల : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 27వ తేదీ నుంచి ఆరు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగ కులగణన చేపడుతున్న విషయం తెలిసిందేనని.. గతంలో రాష్ట్రంలోని పత్ర కులస్తులకు ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని పత్ర సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాసనాయుడు తెలిపారు. శనివారం పులివెందులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో ఉన్న పత్ర కులాన్ని ఎంబీసీ కులాల జాబితాలో చేర్చాని.. ఈ 42 ఎంబీసీ కులాల్లో మా పత్రకుల జనాభా సంఖ్య చాలా తక్కువగా ఉందని ప్రభుత్వ అధికారులు చూపుతూ వస్తున్నారన్నారు. ఎంబీసీ గ్రూపులో చేర్చి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందులో నాన్ రిఫండబుల్ లోన్స్ తీసుకున్న వారిని, ఈ సేవ కేంద్రాలలో కులధృవీకర పత్రాలు జారీ చేసిన లెక్కల ప్రకారం పత్ర కుల జనాభాను లెక్కించినట్లు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పదే పదే చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు, ఉరవకొండ, కల్లూరు, గుంతకల్లు, తాడిపత్రి, నంద్యాల జిల్లాలో ఉన్న ప్యాపిలి మండలంలో ఉన్న పత్ర కులస్తులను పత్ర గొల్లలుగా బీసీడీగా చేర్చి ప్రభుత్వ అధికారులు వారికి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని.. అలాగే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో పత్ర కులస్తులను బోయ వాల్మీకులుగా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని.. ఇక శ్రీకాకుళం ప్రాంతంలో పట్రా వీవర్స్ అంటూ మా పత్ర కులానికి చెందిన వారికి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో విధంగా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారన్నారు. బీసీఏలో ఉన్న మా పత్ర కులాన్ని ప్రథమంగా చూపుతూ పత్ర గొల్ల, పటకార్, పత్ర వీవర్స్, పత్ర బోయలను ఉప కులాలుగా చూపుతూ.. లేకపోతే వాటిని చేర్చి రాష్ట్రంలో ఉన్న పత్ర కులస్తుల కులగణన సక్రమంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులకు సబ్సిడీ పైపుల పంపిణీ



రైతులకు సబ్సిడీ పైపులను అందిస్తున్న ఎంపీపీ రమాదేవి, తదితరులు

లింగాల : పాడా నిధుల ద్వారా వ్యవసాయ శాఖలో సబ్సిడీ కింద స్థానిక రైతులకు పైపులను శనివారం ఎంపీపీ రమాదేవి, ఏఓ రమేష్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైపులు అవసరం ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. నాణ్యమైన నంది పైపులను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 700 మంది రైతులు డీడీలు కట్టారని.. అలాగే ఇంకా కావాలనుకునే రైతులు ఉంటే రైతు భరోసా కేంద్ర సిబ్బందిని కలిసి డీడీ కట్టి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



సూపర్‌వైజర్ నాగేశ్వరికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని మండలాల్లోని అన్ని సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలను పరిష్కరించాలని సీడీపీఓ కార్యాలయంలో సూపర్‌వైజర్ నాగేశ్వరికి సీఐటీయూ అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పద్మావతి, సలీమాలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తెలంగాణా ప్రభుత్వం కంటే ఇచ్చే వేతనాల కంటే అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు తాట్యూటీని మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మినీ సెంటర్లన్నింటినీ మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. వేతనాలు కూడా ప్రధాన టీచర్లకు ఇచ్చే వేతనాలు ఇవ్వాలన్నారు. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, మెను చార్జిలు పెంచాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకురాళ్లు పద్మ, స్వప్న, స్రవంతి, సుబ్బలక్ష్మి, వెంగమ్మ, భాగ్య, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మైలవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ శుక్రవారం బద్వేల్ శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల్లో 10వ తరగతికి చెందిన పి.రాజేశ్వరి, పి.రేవతి సత్తా చాటారన్నారు. ఈనెల 24 నుంచి 26వ తేది వరకు జడ్పీహెచ్ఎస్ చౌటపల్లి చిత్తూరు జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీమను విస్మరించిన బీజేపీ

కడప వైఎస్ఆర్ సర్కిల్: బీజేపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించిందని డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఇందిరాభవన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో రాయలసీమకు నవ మోసాలు, నవ దోషాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.